
NSS DAY Sept 24.15
Chief GUEST RADHAKRISHNAMURTHY garu
Jr Chief Civil Judge Miryalguda




KNM GOVT DEGREE COLLEGE
MIRYALGUDA
NSS UNITS
WORLD AIDS DAY
DEC1st 2015







# అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ




అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నాగేందర్



అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

**మిర్యాలగూడ టౌన్ :** అవగాహనతో ఎయిడ్స్ వ్యాధిని నివారించవచ్చని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ నాగేందర్ అన్నారు. మంగళవారం ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో జరిగిన ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు గాలిబ్, ప్రభాకరరావు, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, లీగల్ సెల్ శ్రీనివాస్, అధ్యపకులు వెంకటరత్నం, సామ్యుల్, రమేష్, వీరయ్య, నరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, కార్తీక్, రామలచ్చు, క్రిష్టమ్మ, రాజమ్మ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీలు

ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. నాగార్జున కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని చైర్మన్ అనుముల మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, ఉపేందర్, రవికుమార్, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## నలందా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో...

నలందా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్దులు పాల్గొన్నారు. సమత డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, ఐనొద్దిన్, సైదులు, అమీనుద్దిన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**వేములపల్లి :** అవగాహనతోనే వ్యాధులను దరిచేరకుండా చూడవచ్చని సీహెచ్‌వో తావునాయక్ అన్నారు. మంగళవారం ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ కేజీరాణి, సూపర్‌వైజర్లు అబ్దుల్లా, శారదాకుమారి, ఏపీఎంవో హనిఫ్ ఏఎన్ఎంలు దుర్గమ్మ, ప్రమీల, శైలజా, సైదమ్మ, జ్యోతి, జయమ్మ, స్వామి, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

# అవగాహనతోనే నిర్మూలన



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

**మిర్యాలగూడ అర్బన్, న్యూస్‌టుడే:** ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శాంతినికేతన్ డిగ్రీ, పీజీ కళాశాలలో స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 500 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు కళాశాల కార్యదర్శి మాలి ధర్మపాల్ రెడ్డి తెలిపారు. బ్యాంకు ప్రబంధకుడు రావిరాల వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానంతోపాటు అవయవ దానం చేసేందుకు ముందుకురావాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారి చిన్నయ్య బోధన్, కళాశాల కరస్పాండెంట్ రామకృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి, నాగేశ్వరరావు, హరనాధ్, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల ఆధ్వర్యంలో..

పట్టణంలోని కేఎన్ఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నాగేందర్ బోర్రె విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. న్యాయవాది శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎస్. కె. గాలిబ్, ప్రభాకర్, అధ్యాపకులు వెంకటరత్నం, సామ్యూల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు పలు వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్థానిక నాగార్జున డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. కళాశా చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. సమత డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ శ్రీనివాసచారి, ప్రోగ్రాం అధికారి సత్యనారాయణ, ఐనుద్దీన్, అమీనుద్దీన్, సైదులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మిర్యాలగూడ, న్యూస్‌టుడే :** ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని విస్తృతంగా అవగాహన ఉంటేనే వ్యాధి వ్యాప్తి అరికట్టవచ్చని ఎస్పీహెచ్‌వో డాక్టర్ కృష్ణకుమారి పేర్కొన్నారు. స్థానికంగా ప్రాంతీయ ఆసుపత్రి ఐసీటీసీ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఎయిడ్స్ దినం సందర్భంగా ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. వ్యక్తుల ప్రవర్తనా విధానంలో మార్పు తీసుకురాగలిగితే వ్యాధి వ్యాప్తిని అరికట్టగలమన్నారు. డాక్టర్ వీరాంజనేయులు, శ్రీనివాసస్వామి, భగవాన్ నాయక్ , సైదిరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




ఎయిడ్స్ అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న కృష్ణకుమారి

**వేములపల్లి(రెడ్డికాలనీ) :** ప్రాణాంతక ఎయిడ్స్ అవగాహనతోనే నిర్మూలించవచ్చని సీహెచ్‌వో తావునాయక్ అన్నారు. మంగళవారం ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, రోగులపట్ల ప్రజలు మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. అబ్దుల్లా, శారద, రాణి, హనీఫ్, శైలజ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.